ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -287 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 1 ఫిబ్రవరి 2026

# అభివృద్ధి పద్దు పొడిచేనా..!



## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

**ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం**

**ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్**

**పన్ను మినహాయింపులపైనే అందరి చూపు**

**ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది**



న్యూఢిల్లీ, **జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది.మిగతా 2లో...

# చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలు



**సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్**


**టీడీపీ నేత బాజీ చౌదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**

**అంబటి ఇంటి వద్ద 6 గంటలకు పైగా టీడీపీ శ్రేణుల నిరసన, ఆందోళన**

**తీవ్ర ఉద్రిక్తతల మధ్య అంబటిని వజ్రవాహనంలో తరలించిన పోలీసులు**

**అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ మంత్రులు, నేతలు**

గుంటూరు, **జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని నవభారత్ నగర్ లోని నివాసం నుంచి ఆయనను తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసుమిగతా 2లో...




# దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా



**కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా**

**వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు**

**సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్**

అమరావతి, **జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసంమిగతా 2లో...

## రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులు గురిచేస్తున్నారు

: నటుడు విజయ్



# రాష్ట్రానికి ప్రగతి కళ

**రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్**

**పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు**

**అందుకోసం 700 కోట్లు తగలేశారు**

**ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం**

**కుప్పం లో మండిపడ్డ సిఎం చంద్రబాబు**

చిత్తూరు, **జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):** ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. 2లో...



# మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం



**శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక**

**కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె**

**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

ముంబై,జనవరి31:
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారుమిగతా 2లో...



# కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

**పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం**

**తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

హైదరాబాద్,**జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణమిగతా 2లో...

# ముగిసిన జనజాతర


**గద్దెలు వీడిన అమ్మవార్లు**

**చిలకలగుట్ట చేరిన సమ్మక్క**

**జయజయధ్వానాలతో వీడ్కోలు**

**ఇళ్లకు పయనమైన భక్త జనం**

మేడారం, **జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజనమిగతా 2లో...



# చంద్రబాబు కుటుంబం విశాఖలో భూదోపిడి

**రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది: జగన్**

**అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్**

**జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ**

అమరావతి, **జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని



# అభివృద్ధి పద్దు పొడిచేనా..!

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు

# చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి) వాహనంలోకి ఎక్కించి తరలించారు. వివరాల్లోకి వెళితే, గుంటూరులో తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీ జరిగిందంటూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదంపై స్పందిస్తూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు గుంటూరులోని అంబటి నివాసం వద్దకు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. దాదాపు 6 గంటలకు పైగా నిరసన కొనసాగింది. ఈ క్రమంలో ఆయన ఇంటిపై రాళ్లు రువ్వడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి ప్రత్యేక వజ్రవాహనంలో అక్కడి నుంచి తరలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు కూడా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంబటి వ్యాఖ్యలను మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, హోం మంత్రి అనిత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అంబటి వ్యాఖ్యలు 'దుర్మార్గం', 'నీచం' అని అభివర్ణిస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబును దూషించిన మీడియా వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఆగ్రహం పెల్లు బుకింది. తెలుగు మహిళలు గుంటూరు నగరంలోని అంబటి రాంబాబు ఇంటి వద్దకు చేరుకుని నిరసనకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఆయన ఇంటి వద్దకు వైసీపీ శ్రేణులతో పాటు రౌడీషీటర్లు చేరుకున్నారు. వారు తెలుగు మహిళల వెంటపడి తరిమికొట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి ఇంటి వద్దకు వెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు వారి ని అక్కడ అడ్డుకున్నారు. ఇంటి వద్ద నడిరోడ్డుపై మరోసారి రెచ్చిపోయిన అంబటి.. అక్కడే మీడియాతో మాట్లాడుతూ, మరోసారి చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడారు. "చంద్రబాబును నేను తిట్టలేదు. నన్ను చంపడానికి కర్రలు, రాడ్లతో టీడీపీ కార్యకర్తలు, మహిళలు రావడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసే క్రమంలో క్షణికావేశంలో అలా మాట్లాడా ల్సి వచ్చింది. నన్ను తిడుతున్న మహిళలను నేను కూడా ఒక మనిషిగా తిట్టకూడదా? చంద్రబాబుకు, లోకేశ్‌కు, ఆయన నడిపిస్తున్న రెడ్ బుక్‌కు నా ఇంట్లో కుక్క కూడా భయపడదు. దమ్ముంటే అరెస్టు చేసుకోండి. అరెస్టుకు సిద్ధంగా ఉన్నా... బెయిల్ కూడా తీసుకోను... జైల్లో ఉంటా... నీ సంగతి తెలుస్తా.. ఐ డోంట్ కేర్... నేను పారిపోను. ఇంట్లోనే ఉంటా... ఇది తెగింపు కాదు పిల్లిని కట్టేసి కొడితే పులిలా మారుతుంది. ప్రస్తుతం నేను కూడా అలానే..." అంటూ తనను పులిలా అభివర్ణించుకున్నారు..

**అంబటి రాంబాబుకు జగన్ ఫోన్**
**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం**

అంబటి రాంబాబుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేశారు. టీడీపీ దాడికి గురైన అంబటిని పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. రాష్ట్రం జంగిల్‌రాజ్‌గా మారిపోయిందన్నారు. చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దుర్మార్గాలు రోజురోజుకూ పెరిగిపోయాయన్న వైఎస్ జగన్.. ఉద్దేశపూర్వకంగానే హత్యాయత్నం, దాడులకు దిగారన్నారు. ప్రజలన్నీ చూస్తున్నారు. ఈ అరాచకపాలనను ప్రజలు సహించబోరు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకుల్లా వ్యవహరించారు. అంబటికి పార్టీ మొత్తం అండగా ఉంటుంది' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అంబటిపై టీడీపీ గూండాల హత్యాయత్నాన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. లడ్డూ విషయంలో సిట్ ల్యాబ్ రిపోర్టుల ఫలితాలతో అడ్డంగా దొరికిపోవడంతో బాబు హింసను రాజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. దాంట్లో భాగంగానే వరుస దాడులు జరుగుతున్నాయన్న వైఎస్సార్‌సీపీ.. పథకం ప్రకారమే అంబటిపై హత్యాయత్నం చేశారని పేర్కొంది. అంబటిపై హత్యాయత్నాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి వైఎస్సార్‌సీపీ తీసుకెళ్లనుంది. కేంద్ర హోంశాఖకు వైవీ సుబ్బారెడ్డి లేఖ రాయనున్నారు.

# రాష్ట్రానికి ప్రగతి కళ

(మొదటి పేజీ తరువాయి)

కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించు కుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా



రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా

(మొదటి పేజీ తరువాయి)

లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ్ర÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.

## చంద్రబాబు కుటుంబం విశాఖలో భూదోపిడి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియాడ ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు. రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

# ముగిసిన జనజాతర

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల వనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం వనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులు గురిచేస్తున్నారు: నటుడు విజయ్

తాను నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదల ఆలస్యం కావడంపై నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పందించారు. తాను రాజకీయాల్లోకి రావడం వల్లే తన సినిమాను ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన కారణంగా నిర్మాతకు నష్టం జరుగుతోందని అన్నారు.

తన నిర్మాతల గురించి ఆలోచిస్తే బాధగా ఉందని అన్నారు. రాజకీయ రంగంలోకి వచ్చేటప్పుడు వీటన్నింటికి సిద్ధపడ్డానని ఆయన పేర్కొన్నారు. తన సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించానని అన్నారు. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కావాల్సింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలికంగా స్టే విధించగా, నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, మద్రాస్ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈ నెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన డివిజన్ బెంచ్, దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు. విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

## రాష్ట్ర లేబర్ కమిషనర్ గంధం చంద్రుడు



**శ్రీ సత్య సాయి ఎడ్యుకేషన్, జనవరి 31,(రిపబ్లిక్ న్యూస్):**
చిలమత్తూరు మండలంలోని టేకులోడు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల నందు చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల కార్యక్రమం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చదువులో మరింత శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ కమిషనర్, శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల స్పెషల్ ఆఫీసర్ గంధం చంద్రుడు సూచించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థుల చదువు, ఆహారం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని, క్రీడలలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు పెనుగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దార్ మనోజ్ కుమార్, జిలా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బయ్య,మండల స్థాయి అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
శ్రీ సత్యసాయి జిల్లా ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఇద్దరు కలిసి చిలమత్తూరు మండలంలోని టేకులోడు గ్రామంలో ఉన్న లేఅవుట్లో మంజూరైన ఇళ్లను అధికారులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకోవాలని సంబంధిత బిల్లులను ప్రభుత్వం త్వరలో మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్ తదితర అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం నందు పెనుగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి, పెనుగొండ డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు కు సీఎం చంద్రబాబు పర్యటన ఖరారు




**ఎమ్మిగనూరు, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు మండలం కల్లొట్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఫిబ్రవరి 3 లేదా 8వ తేదీల్లో సీఎం పర్యటన ఉండవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో, హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం, బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వరరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. అయితే, సీఎం కార్యాలయం నుంచి అధికారిక తేదీ ఇంకా ఖరారు కాలేదని ఆయన వెల్లడించారు. ఈ పర్యటనలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు సమాచారం.

# పింఛన్లు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రాధమ్మ



**మంత్రాలయం, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్)**మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ శ్రీ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో మరియు టీడీపీ కర్నూలు అధ్యక్షులు బి. రామిరెడ్డి సతీమణి బి. రాగమ్మ ఆధ్వర్యంలో ఈరోజు దావీదు భార్య జయమ్మ కు ఈరోజు జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అంద జెయాడం జరిగింది. కార్యక్రమంలో వగరూరు గ్రామ అధ్యక్షులు బి. పవన్ కుమార్ మరియు గోపాల్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, మరియు ఇతర లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను పంపిణీ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాలను పెంచి, పేదలకు మరియు వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు భరోసా కల్పించింది. సహాయం అందిస్తున్నందుకు ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం పింఛన్‌ను కేవలం వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు తీసుకుంది. అంతేకాకుండా, ఎవరైనా ఒక నెల పింఛన్ తీసుకోకపోతే, మరుసటి నెలలో రెండు నెలల పింఛన్ ఇచ్చేవారు కాదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరైనా ఒకటి రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా, మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. ఇంకా, గత వైసిపి ప్రభుత్వం పింఛన్ గ్రహీత మరణిస్తే భార్యకు పింఛన్ ఇవ్వకుండా, వితంతు మహిళలకు అండగా నిలవడంలో విఫలమైంది. అయితే, కూటమి ప్రభుత్వం, జీవిత భాగస్వామి పింఛన్ పథకం కింద, మరుసటి నెలలోనే వితంతు పింఛన్‌ను మంజూరు చేసి, వితంతు మహిళలకు ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్. గోపాల్ ఐటీడీపి బి. లింగప్ప. మల్లేస్. వీరేష్. దండు చిన్నాన్న. మాజీ సర్పంచ్ ఎసన్న. రాజన్న. భాస్కర్ తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.ం

# రిటైర్డ్ ఎంఆర్ఓ చంద్రశేఖర్ పెన్షన్ లో 5%శాతం కోత




**మంత్రాలయం, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్):**
మంత్రాలయం మండలం కేంద్రంలో ఉన్న సర్వే నంబరు 35/1 విస్తీర్ణం 1.09 సెంట్లు రస్తా పోరంబోకు భూమిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు భూమిలో కొంత మంది వ్యక్తులకు 2022 లో చెల్లని పట్టాలు ఇచ్చినందుకు మంత్రాలయం ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడు యేబు ఫిర్యాదు మేరకు రిటైర్డ్ మంత్రాలయం తహసీల్దార్ చంద్రశేఖర్ పెన్షన్ లో ఐదు శాతం కోత విధించినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అప్పటి కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన విచారణ చేసి సీసీఎల్ ఏ అధికారులు నివేదిక అందచేశారు. వారు విజిలెన్స్ కమిటీ కు విచారణ చెయ్యాలని ఆదేశించగా ,ఈ విచారణ లో ప్రైవేటు భూమిలో అక్రమంగా ఎటువంటి ఆర్ సి నంబరు లేకుండా పట్టాలు ఇచ్చినట్లు ధృవీకరించి నివేదికను ప్రభుత్వానికి అందచేశారు. ప్రభుత్వం ఆయనకు వచ్చే పెన్షన్ లో ఐదు శాతం కోత విధించినట్లు తెలిసింది. ఈ విషయం పై త్వరలో హైకోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేయనున్నట్లు విశ్వసనీయమైన సమాచారం..అంతేకాకుండా మండల పరిధిలోని సౌలహళ్లి గ్రామానికి చెందిన హరిజన ముత్తమ్మ కు చెందిన వ్యవసాయ భూమి విషయం పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు దిక్కరించినందుకు హైకోర్టులో కోర్టు విచారణ ధిక్కారణా కేసు ఆయన పై కేసు విచారణలో ఉందని తెలిసింది.

# రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడమే లక్ష్యం

## బుల్లితెర నటులు రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం

### రోడ్డు భద్రత పాటింపు ప్లకార్డులను పట్టుకుని ప్రదర్శన -ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని పిలుపు







**అనంతపురం క్రైమ్, జనవరి 31,( రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ గారి సూచనల మేరకు హెల్మెట్, సీట్ బెల్టు వినియోగంపై, రోడ్డు సేఫ్టీ నిబంధనల పాటింపుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో కలిసి రోడ్డు భద్రతపై ఈరోజు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ గారి సూచనలతో స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద బుల్లితెర నటులు సుస్మిత, ప్రభాకర్ , పవన్ సాయి, అనిల్ , శ్రీరాం, తదితరులు రోడ్డు భద్రత పాటింపు నిబంధనలు కల్గిన ప్లకార్డులను చేత పట్టుకుని ప్రదర్శన చేశారు.

**అమాయకుల ప్రాణాలు పోతున్నాయి**

ఈ సందర్భంగా బుల్లితెర నటులు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్టు తప్పనిసరిగా వినియో గించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని వారు హెచ్చరించారు. అలాగే... అతి వేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కేవలం వాహనదారులే కాకుండా అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పోతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలంతా డ్రంకన్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు.

**ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి**

ఈ సందర్భంగా ట్రైనీ ఐపిఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత అనేది చట్టాల భయంతో పాటించాల్సిన అంశం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి నైతిక బాధ్యతని తెలిపారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. బుల్లితెర నటుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈకార్యక్రమంలో సి.ఐ లు వెంకటేష్ నాయక్ , వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , డిస్కవర్ అనంతపురం అనిల్ , పలువురు ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# దత్త క్రియాయోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**ముగిసిన దత్త క్రియ యోగ తరగతులు**

**నేడు జయలక్ష్మి మాత తెప్పోత్సవం**

**దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద స్వామీజీ**





**అనంతపురం ఆధ్యాత్మికం, జనవరి 31,(రిపబ్లిక్ న్యూస్):**
ఆధునిక ప్రపంచంలో ప్రజలందరూ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలంటే దత్త క్రియ యోగ చేయడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సచ్చిదానంద స్వామీజీ పేర్కొన్నారు. ప్రతి మనిషి ప్రతిరోజు యోగా సాధన ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అలా జరగాలన్న లక్ష్యంతోనే దత్త పీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మిపురంలో దత్త క్రియాయోగ తరగతులను నిర్వహించడం జరిగిందని దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. తల్లికి మించిన దైవం లేదని తాను జయలక్ష్మి మాత ఆశీర్వాదం వల్లనే, ఆమె శివ భక్తురాలు కావడం వల్ల ఆ మహిమలతో తనకు ఈ శక్తి లభించిందని అమ్మవారిని స్వామీజీ గుర్తు చేసుకున్నారు. తన శక్తి అంతా తన తల్లి జయలక్ష్మి మాతాదే అని అన్నారు. రాప్తాడు మండలం బొమ్మెపర్తి జయలక్ష్మిపురం గ్రామంలో దత్త పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న దత్త క్రియాయోగ తరగతులు ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొన్నారు.

**జిల్లాను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యం**

ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రపంచ శాంతి కొరకు గత 40 సంవత్సరాలకు పైగా దత్త పీఠం ఆధ్వర్యంలో దత్తక్రియ యోగా తరగతులను నిర్వహించడం జరుగుతున్నదని అందులో భాగంగా ఈ ఏడాది జయలక్ష్మి పురంలో నిర్వహించడం జరుగుతోందని, ఇందులో తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి అనేకమంది దత్తక్రియ యోగా తరగతుల్లో పాల్గొన్నార ని స్వామీజీ అన్నారు. ఇందులో ట్రైనింగ్ తీసుకున్నవారు ఆయా జిల్లాలలో ఆయా ప్రాంతాలలో నిత్యం దత్తక్రియ యోగా తరగతులు నిర్వహిస్తూ ప్రజల్ని పెద్ద ఎత్తున ఆరోగ్యవంతులు చేయడానికి యోగా తరగతులు నిర్వహించాలన్నదే దత్త పీఠం లక్ష్యమని సచ్చిదానంద స్వామీజీ అన్నారు. దత్త పీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురం అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గత రెండు రోజులు క్రితం దాదాపుగా 40 ఎకరాల్లో పైగా ఆయుర్వేదిక్ మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవులందరికీ మంచి చేయాలన్న లక్ష్యంతో ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకురావాలన్న లక్ష్యంతో దత్త పీఠం పనిచేస్తోందన్నారు.
అందులో భాగంగా అన్ని వర్గాల ప్రజలు క్షేమం కోసం రైతుల క్షేమం కోసం యాగాలు పూజలు నిత్యం నిర్వహిస్తానే ఉంటామని అమ్మ జయలక్ష్మి పురం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. దత్త క్రియా తరగతులు మూడు రోజులు ముగిసిన సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి దత్తపీఠం ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం స్వామీజీ దత్త క్రియాయోగ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.

**బొమ్మేపర్తిలో నేడు జయలక్ష్మి ఆరాధనోత్సవాలు**

**శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ**

తన మాతృమూర్తి అమ్మ జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు నేడు బొమ్మేపర్తి జయలక్ష్మిపురంలో నిర్వహించడం జరుగుతుందని పేద ప్రజలందరికీ అన్నదానము, వస్త్రధానము, అమ్మ జయలక్ష్మి మాత పేరు మీద ప్రతి ఏడాది నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా నిర్వహించడం జరుగుతుందని స్వామీజీ తెలియజేశారు. తల్లికి మించిన దైవం లేదని, అమ్మ శివ భక్తురాలని అమ్మ ఇచ్చిన శక్తితోనే నేను గణపతి సచ్చిదానంద స్వామీజీగా అవతరించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అని, అమ్మను నిత్యం ఆరాధించడం ద్వారా ప్రతి ఒక్క మనిషిలో మానవత్వము, సేవా గుణము అలవర్చుకోవాలని అదే దత్త పీఠం లక్ష్యమని ఆ విధంగా పనిచేయడం జరుగుతుందన్నారు. నేడు ఉదయం జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు, సాయంత్రం రథయాత్ర, జయలక్ష్మి మాత తెప్పోత్సవం కార్యక్రమం మొదటిసారిగా బొమ్మ పరిధిలో ప్రారంభిస్తున్నామని ఇది ప్రతి ఏడాది ఈ సంవత్సరం నుంచి జరుగుతుందని సచ్చిదానంద స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో దత్త పీఠం మైసూర్ ప్రతినిధి శ్రీనాథ్ అనంతపురం దత్త మందిరం ట్రస్ట్ సభ్యులు కాశి నారాయణ శర్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు పెద్ద ఎత్తున దత్త భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు సమావేశం అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ఆశీర్వదించారు రేపటితో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనంతపురం జిల్లా పర్యటన ముగుస్తుంది.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ విష్ణు చరణ్**



**అనంతపురం సంక్షేమం, జనవరి 31,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం అర్బన్ పరిధిలోని లెనిన్ నగర్ (టివి టవర్ వద్ద)లో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, డబ్బులు ఏమైనా ఇచ్చారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. ఒకటవతేదీనే పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రజలు పలు సమస్యలను పరిష్కరిస్తాం**

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్**

ఇందులో పద్మావతి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ముత్యాలమ్మ అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను, ఎం.అంజనప్పకు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయలు, కదిరి దాసు అనే లబ్ధిదారునికి డిఎంహెచ్ఓ పెన్షన్ 15 వేల రూపాయలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ వెంకటనాయుడు, జిఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శ్రీధర్ రావు, పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# " కాసేపు నవ్వుకుందాం " పుస్తకం కేంద్ర గ్రంథాలయానికి వితరణ

## మానవత కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి -తప్పుడు విలువలు నేర్పిస్తున్న సినిమాల ద్వారా పెడదారి



**అనంతపురం కార్పొరేషన్, జనవరి 31,(రిపబ్లిక్ న్యూస్):** మానవత కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి రచించిన 14 పుస్తకం "కాసేపు నవ్వుకుందాం" 100 కాపీలు కేంద్ర గ్రంథాలయము, బాలికల మహిళా గ్రంథాలయాలకి వితరణగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్ పాల్గొని, ప్రసంగిస్తూ. గ్రంథాలయాలను ప్రజలు బాగా ఉపయోగించుకోవాలని మరి ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు, యువతకు పోటీ పరీక్షలు కొరకు కావాల్సినన్ని పుస్తకాలు సమగ్రంగా ఉన్నాయని తెలియజేశారు.

అదేవిధంగా తరిమెల అమరనాథ్ రెడ్డి లాంటి వ్యక్తులు గతంలో కూడా తాను రచించి ముద్రవేసిన 13 పుస్తకాలు కేంద్ర గ్రంథాలయం ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న ప్రతి గ్రంథాలయంలోనూ ఆయన రచనలు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇదే కోవలో నేడు వితరణగా ఇచ్చిన 14వ పుస్తకం "కాసేపు నవ్వుకుందాం " జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో వెంటనే పంపి పాఠకులకు అందుబాటులో ఉంచుతామని కొనియాడారు.

**పాఠకులను ఆకట్టుకునే పుస్తకం**

గ్రంథాలయ కార్యదర్శి పి రమ, ప్రస్తుత కార్యదర్శి పి.కమన్న తమ ప్రసంగాలలో మానవత కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి రచనలు సమాజంలో ఉన్న రుగ్మతలను తులనాడుతూ సమాజంలో ఉన్న ఎంతటి సమస్యనైనా హాస్యాన్ని జోడించి విలువైన పరిష్కారాలను సులువైన, సరళమైన భాషలో పాఠకులకు ఆకట్టుకుంటూ పుస్తకం మొదలు పెడితే చివరి వరకు చదివించే రచయిత తరిమెల అమరనాథ రెడ్డి అని వారిరువురూ పేర్కొన్నారు.

**గ్రంథాలయాల వైపు నడిపించే బాధ్యత తల్లిదండ్రులదే**

పుస్తక రచయిత మానవత కన్వీనర్ తరిమెల అమరనాథ రెడ్డి ప్రసంగిస్తూ రోజురోజుకీ సమాజంలో విలువలు దిగజారుతున్న తీరు యువతను పెడదారి పట్టిస్తూ కళాత్మకంగా తప్పుడు విలువలు నేర్పిస్తున్న సినిమాలు స్మార్ట్ ఫోన్ ద్వారా పెడదారి పడుతున్న యువతను గ్రంథాలయాల వైపు నడిపించే బృహత్తర బాధ్యత తల్లితండ్రులు, ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. సెల్ ఫోన్ డి-అడిక్షన్ కేంద్రాలుగా గ్రంథాలయాలు పనిచేయాలని అదేవిధంగా యువత గ్రంథాలయాల్ని విధిగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా మానవత కో-కన్వీనర్ సలీమ్ మాలిక్ వ్యవహరించగా, అసిస్టెంట్ లైబ్రరీ గోవిందు, తెలుగు వెలుగు సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి, రచయితలు ఎస్ రియాజుద్దీన్, డాక్టర్ జూటూరు షరీఫ్, అనంతపురంవిశాలాంధ్ర మాజీ మేనేజర్ ఈరన్న, మహిళా గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుందన గుర్తి గ్రామంలో ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి









**చిప్పగిరి, జనవరి, 31,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం కుందన గుర్తి గ్రామం నందు శనివారం ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి కార్యక్రమం సర్పంచ్, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగింది, ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి గ్రామంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు, రోడ్లు, త్రాగునీరు, పెన్షన్లు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి అక్కడికక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తక్షణ పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు, ఎన్టీఆర్ పెన్షన్ల అర్హత కలిగిన లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరిగింది. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేయడం ప్రభుత్వ ప్రజా సంకల్పానికి నిదర్శనం అని వృద్ధులు వికలాంగులు వంటి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇంటి ముంగిటే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే మా పాలనకు నిజమైన సంతృప్తి అని, టిడిపి కార్యకర్తలు ఎంపిటిసిలు ,సర్పంచులు సీనియర్ నాయకులు అందరూ కలిసి సమన్వయంతో తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప, మాజీ మండల కన్వీనర్ లాయర్ వలి, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, బంటనహాల్ సురేష్, దేగులపాడు సర్పంచ్ నీలకంఠ, బిల్లోన కోనంకి శ్రీనివాసులు, కరివేముల గోవిందు ఏరూరు నరసింహులు, రామదుర్గం తిమ్మయ్య, సోము నాయుడు, మాధవులు, ఏరూరు మహేష్, లక్ష్మీప్రసన్న, రామచంద్ర, దానప్ప, గుమ్మనూరు అంపయ్య, నంచర్ల తిమ్మప్ప, పోతురాజు రాముడు, జనార్దన్ స్వామి, బోగేస్ స్వామి, కొండా రాముడు, సంఘాల చంద్ర, భాస్కర్ ,బిజెపి నాయకుడు తిమ్మప్ప, కుమార్, వైకుంఠం వెంకటేశ్వర్లు, చిప్పగిరి అశోక్ యాదవ్, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మరియు తదితరులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను నిరంతరాయంగా చేరేటట్లు ఉండాలని సూచించారు. తదుపరి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వార్డులో నడుచుకుంటూ పలుచోట్ల పర్యటించి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, లైటింగ్ & మౌలిక వసతులు సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాలు లేకుండా నెయ్యి తయారు చేయడం, నెయ్యిలో కల్తీ చేయడం, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసిన విషయం సిట్ దర్యాప్తు, చార్జిషీట్ల ద్వారా పూర్తిగా బట్టబయలైందన్నారు. వైసీపీ పాలనలో టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, కల్తీకి రహదారి నిర్మించారని, విచిత్రమైన కంపెనీలకు ఎటువంటి సరైన విచారణ లేకుండా టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా పథకం, వైద్య సేవలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ పథకాలు ప్రతి అర్హుడికి చేరేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , పట్టణ, వార్డు నాయకులు, మునిసిపల్ కమీషనర్, సిద్భంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలను దెబ్బతీశారు

## ఎమ్మెల్యే బుసినే వీరపాక్షి





**చిప్పగిరి, జనవరి, 31,( రిపబ్లిక్ న్యూస్)** ఎంతో పవిత్రమైనకలియుగ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డు లో కల్తీ జరిగిందంటూ నారా చంద్రబాబు నాయుడు గారు అబద్ధపు మాటలు చెప్పి భక్తుల మనోభావాలను దెబ్బ తీశాడని ఆలూరు నియోజకవర్గంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు శనివారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి కేంద్రంలో తిరుమల లడ్డు పవిత్రతను కాపాడాలని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేశారు,

మీూా బుసినే విరుపాక్షి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా నాయకుడు వైస్ జగన్ మోహన్ రెడ్డి పై నింద మోపాలని సాక్షత్తు నారా చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డు లో కల్తీ జరిగింది అంటూ అబ్బాదాపు మాటలు చెప్పారని,తిరుపతి లడ్డు లో ఎ జంతువు నెయ్యి కలిపారు అంటూ హిందువుల మనోభావాలను దెబ్బతీసిన చంద్రబాబు నాయుడు అబద్ధపు బూటకపు మాటలు చెప్పారు అని సుప్రీంకోర్టు నిజాలు తెలపాలంటూ సి.బి.ఐ తో కమిటీ ఏర్పాటు చేసి ఎంక్వయిరీ చేయించారు. సి.బి.ఐ వారు ఎంక్వయిరీ చేసి తిరుమల లడ్డు లో కల్తీ జరగలేదు అంటూ క్లియరెన్స్ ఇచ్చింది అని,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్యాకేజి తీసుకొని చంద్రబాబు నాయుడు తన అంటే తందన అంటున్నారు అని,కల్తీ నెయ్యి కాదు చంద్రబాబు కల్తీ రాజకీయం రాష్ట్రంలో ఉండే హిందువులందరికీ క్షమాపణ చెప్పాలన్నారు,తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు అబద్ధం, చంద్రబాబు కుట్రలు నిజం అని,

తిరుపతి లడ్డులో కల్తీ జరిగింది అంటూ అబ్బదపు మాటలు చేపిన సీఎం మరియు డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు,.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న కార్మిక చట్టాల రక్షణగా జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## -- ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు




**ఎమ్మిగనూరు, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్)** కార్మికుల చట్టాలను రక్షించుకోవడం కోసం తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ సిఐటియు,ఐఎఫ్టియు కార్మిక సంఘాల సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర అధ్యక్షులు వహించాడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,తిమ్మాగురుడు,సీఐటీయు మండల కార్యదర్శి రాముడు ఐఎఫ్టియు జిల్లా నాయకులు రాజు ఏఐటీయూసీ తాలూకా సహాయ కార్యదర్శి రంగన్న సమావేశంలో వారు మాట్లాడుతూ సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీ జరిగే భారీ సమ్మెను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రధానంగా 1926 నుండి కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ల ధన దాహం కోసం, కార్పొరేట్లకు ప్రయోజనం కోసం కార్మికులకు ఉన్న హక్కులన్నింటినీ అరించి నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్, విత్తన చట్టం 2025, విద్యుత్ చట్టం 2025, వి జి బి రామ్ జి లని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ,సిఐటియు,ఐఎఫ్టియు,నాయకులు ఖాజు, సురేష్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శివ, ఎల్లప్ప, ప్రతాప్,నాగరాజు నరసింహులు,ప్రసాద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 7వ తేదీన నవోదయ 9వ, 11వ తరగతి లేటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్ష

## ---ప్రిన్సిపల్ ఈ పద్మావతి



**ఎమ్మిగనూరు, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్):** 2026-27 విద్యా సంవత్సరానికి గాను నవోదయ విద్యాలయంలో ఖాళీగా ఉన్నసీట్ల ప్రవేశం కొరకు 9వ,11వ తరగతిలో లేటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్ష తేది. 07.02.2026 శనివారము నిర్వహించబడును. విద్యాలయంలో 9వ తరగతికి ఖాళీలకు ఉమ్మడి కర్నూల్ జిల్లా (కర్నూల్ మరియు నంద్యాల ) నుండి దరఖాస్తులు స్వీకరించారు . 9 వ తరగతి ఖాళీలకు 1014 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్ష ఉదయం గం.11:15 నుండి మధ్యాహ్నం 01:45 గం!! ల వరకు 3 పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడును. అలాగే 11వ తరగతి ఖాళీలకు 1382 మంది దరఖాస్తు చేసుకున్నారు . 11వ తరగతికి ఉదయం గం.11:00 నుండి మధ్యాహ్నం 01:30 గం!! ల వరకు నిర్వహించబడును.. పరీక్ష 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించబడును. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావలసినదిగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ . పద్మావతి తెలియజేసారు. అభ్యర్థులు ఈ క్రింది వెబ్ సైట్స్ ద్వారా అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవలయును: **https://navodaya.gov.in/ లేదా www.nvsadmissionclass-nine.in** గమనిక:- 1. అభ్యర్థులకు ఏమైనా సందేహాల నివృతి కొరకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించగలరు. 085212-294545 తెలియజేశారు.

# జనవరిలో రెండు సార్లు పెన్షన్లు పంపిణీ

## -- పెన్షన్లు నిరుపేదలకు వరం





**ఎమ్మిగనూరు, జనవరి, 31,(రిపబ్లిక్ న్యూస్)**ఎమ్మిగనూరు పట్టణ ఎస్సీ కాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందిస్తున్న పెన్షన్లు ఒకటే నెలలో రెండు పెన్షన్లు అందుకున్న పెన్షన్ దారులు సీఎం చంద్రబాబు నాయుడు కి మరియు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కిని మరియు కూటమి ప్రభుత్వానికిని కృతజ్ఞతలు థాంక్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ అంబేద్కర్ తెలుగుదేశం పార్టీ కోపరేట్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేము మరియు సూరి బూత్ కన్వీనర్లు శ్రీనివాసులు వెంకటేశు వీరేషు, తదితరులు పాల్గొన్నారు

# దస్తగిరి తాత ఉరుసులో బాణాసంచా ప్రమాదం

## గాయపడిన యువకులను పరామర్శించిన జిల్లా టీడీపీ అధ్యక్షురాలు

### ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 31)** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, ఆస్పరి మండలం అట్టేకలు గ్రామంలో దస్తగిరి తాత ఉరుసు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాణాసంచా పేల్చే సమయంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడటం విచారకరమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె కృష్ణమ్మ అన్నారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే ఆమె ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని గాయపడిన యువకులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అక్కడి వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన అత్యుత్తమ వైద్యం అందించాలని సూచించారు. అలాగే బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

దస్తగిరి తాత ఆశీస్సులతో గాయపడిన యువకులు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తమ ఇళ్లకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదివారం 1 ఫిబ్రవరి 2026

## రైతులే స్వయంగా ఈ పంట నమోదు చేసుకోవచ్చు



**చిప్పగిరి, జనవరి, 31,( రిపబ్లిక్ న్యూస్)** రైతులే స్వయంగా ఈ పంట నమోదు చేసుకోవచ్చని ఎం ఏ ఓ శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఏపీఏ ఐఎంఎస్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా గాని వ్యవసాయ శాఖ సిబ్బంది సహాయంతో గాని డౌన్లోడ్ చేసుకుని దాని ద్వారా లాగిన్ అయి ఆధార్ నెంబర్ మరియు ఎంపీఐఎన్ ద్వారా లాగిన్ అవ్వాలి అని నా పొలాలు మరియు ఈ పంట బుకింగ్ లో రైతుకు ఎన్ని పొలాలు ఉన్నాయి ఎన్ని పంటలు ఉన్నాయి అనేది తెలుస్తుంది మరియు ఈ పంటలో బుకింగ్ చేసిన పంటల వివరాలు కనిపిస్తాయి ఒకవేళ ఈ పంట నమోదులో పంట వివరాలు తప్పుగా ఉన్నట్లయితే పిర్యాదు అభ్యర్థించండి అనే బటన్ క్లిక్ చేసి ఈ పంట నమోదు వివరాలు ధృవీకరణ అను పేజీలో తగిన పంట వివరాలు నమోదు చేసి ధృవీకరించవచ్చు అని రైతు విస్తీర్ణం ఇంకా మిగిలి ఉంటే మీ పంటను బుక్ చేయండి బటన్ ఎంపిక చేసుకుని మిగిలిన భూమి వివరాలు నమోదు చేయవచ్చు అని రైతు తప్పనిసరిగా అతని పొలం నందు తగిన అక్షాంశాలు రేఖంశాలతో తన పంట ఫోటో లేదా పంట లేకుంటే పంట వేయలేదు అని ఫోటో తీయాల్సి ఉంటుంది ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎఒ శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు.

## పదవి విరమణ పొందిన ఎం ఐజయ్య దంపతులకు ఘనంగా సన్మానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో నాగ అనసూయ




**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజున ఓర్వకల్ మండలం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కాల్వబుగ్గ డ్వామా నర్సరీ యందు నర్సరీ టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి శనివారం నాడు 31 తేదీ నా పదవి విరమణ పొందిన ఎం ఐజయ్య దంపతులను ఓర్వకల్లు మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు అందరూ మొక్కలను సంరక్షించి, వాటిని క్లస్టర్ పరిధిలోని ఆయా మండలాలకు, గ్రామాలకు వివిధ రకాల ప్లాంటేషన్ కార్యక్రమాలకు సకాలంలో అందజేయడంలో నర్సరీ టెక్నికల్ అసిస్టెంట్ గా ఎం ఐజయ్య చేసిన కృషిని అందరూ అభినందించారు. తదనంతరం శాలువాలు పూలమాలలతో ఐజయ్య దంపతులను ఉపాధి హామీ సిబ్బంది మరియు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది సన్మానించారు ఈ కార్యక్రమంలో డివిజన్ ఏపీడి పద్మావతమ్మ, మండల అభివృద్ధి అధికారి నాగ అనసూయ , డిప్యూటీ ఎండిఓ, సిఎల్ఆర్సి కోర్సు డైరెక్టర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త బోర్ పాయింట్లకు భూమి పూజ చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ

**పాములపాడు జనవరి 31 రిపబ్లిక్ న్యూస్:** -పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో కొత్త బోర్ పాయింట్లకు గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, ఎంపీడీవో కార్యాలయ ఏవో-ఎం.సరళ, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, గ్రామ నాయకులతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్లు వేసి, వాటికి మోటార్లు బిగించి కాలనీలకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్-వై.దానమయ్య, రామచంద్రనాయక్, వెంకటసుబ్బయ్య, లక్ష్మన్న నాయక్, స్వచ్ఛభారత్ ఎంసీఓ- పి.చెంచయ్య, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



## కార్యకర్తల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి, జనవరి 31, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజున కల్లూరు అర్బన్ : 19వ వార్డు గణేష్ నగర్ చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త ఎరుకల నాగరాజు కుమారుడు అఖిల్ శకుంతల కళ్యాణ మండపం దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న రేగి పండ్ల కోసం వెళ్లి కరెంటు షాక్ తగిలి తీవ్రంగా గాయాలైన విషయం విదితమే. శనివారంఈరోజున ఎరుకల నాగరాజు కుటుంబానికి వార్డు నాయకుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం 20,000/- రూ అందించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి
ఈ కార్యక్రమంలో 19 వార్డు నాయకులు నల్లబోలు గోపాల్ రెడ్డి, రాజమోహన్ రెడ్డి , చంద్రిక, తిరుమల్ , వెంకటేశ్వర రెడ్డి ,చిన్న ,మరియు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రూ. 2 కోట్లతో స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభం

## క్రీడలతో మనిషికి మానసిక ప్రశాంతత - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె





**శ్రీ సత్య సాయి స్పోర్ట్స్, జనవరి 31,(రిపబ్లిక్ న్యూస్):** ఇండోర్ స్టేడియం ఈ ప్రాంతానికి రావడం కొత్తచెరువు ప్రజల చిరకాల కోరికని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని విద్యా ప్రాంగణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.

**ప్రతి ఒక్కరూ స్టేడియం సద్వినియోగం చేసుకోవాలి**

ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, 2018లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఈ ప్రాంత ఎమ్మెల్యే అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చెరువుతో కోటి రూపాయలతో కొత్తచెరువుకు మినీ స్టేడియం మంజూరయిందని తెలిపారు. అయితే ఎన్నికలు రావడం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు అలాగే ఆగిపోయాయని గుర్తు చేశారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ఈ విద్యా ప్రాంగణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి రూ.2 కోట్ల 10 లక్షల 50 వేల రూపాయలు నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్నారని అందుకు సీఎం చంద్రబాబు గారికి ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ,రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇండోర్ స్టేడియం కొత్తచెరువు గ్రామం ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక అని అన్నారు. ఈ స్టేడియం రాకతో క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు 4 శాతం రిజర్వేషన్**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి విద్యతోపాటు క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతతతో పాటు మనిషికి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. నేటి పరిస్థితుల్లో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అర్జున , ఖేల్ రత్న ,పద్మశ్రీ ,ద్రోణచార్య వంటి అవార్డులు అందజేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం కూడా క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ఉద్యోగ, విద్యారంగాలలో 4 శాతం రిజర్వేషన్ అందజేస్తుందని తెలిపారు. కొత్త చెరువులో ఇండోర్ స్టేడియం రావడం ఈ ప్రాంత క్రీడాకారులు చేసుకున్న అదృష్టమన్నారు. అదేవిధంగా కొత్తచెరువు సత్యసాయి జిల్లా పుట్టపర్తికి నడి కేంద్రంగా ఉండడంవల్ల రోడ్లు విస్తరణ తో పాటు ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సిబ్బందికి సూచించారు. కొత్తచెరువు పట్టణాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఈ స్టేడియం నిర్మాణ పనులను ఎంతో నాణ్యంగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు.

**సయ్యద్ షా మస్తాన్ వలి 123 ఉరుసు మహోత్సవ పోస్టర్ లు ఆవిష్కరణ**

కొత్తచెరువు చెందిన హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి 123 ఉరుసు మహోత్సవ పోస్టర్ లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఆర్డీఓ సువర్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, సామకోటి ఆదినారాయణ, కొత్త చెరువు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణ ,టీడీపీ యువ నాయకులు చిన్న పొల్ల సంతోష్ కుమార్ , శాప్ జిల్లా అధికారి కిషోర్ ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , శివారెడ్డి ,విశ్రాంత ఉపాధ్యాయులు సూర్యనారాయణ వెంకన్న, స్థల దాత పార్వతీ ,రాజీవ్ , సింగల్ విండో అధ్యక్షులు నాగేంద్రప్రసాద్ మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా తహసిల్దార్ రామాంజనేయులు ఎంపీడీవో నటరాజ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, ఎంపీడీవో కార్యాలయ ఏవో-ఎం.సరళ

**పాములపాడు జనవరి 31 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, ఎంపీడీవో కార్యాలయ ఏవో- ఎం.సరళ తో కలిసి పాల్గొని, సచివాలయ ఉద్యోగస్తులతో, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి నగదు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, ఎంపీడీవో కార్యాలయ ఏఓ- ఎం.సరళ లు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, ఫిబ్రవరి-1వ తేదీ ఆదివారం ఉన్నందున ఒకరోజు ముందుగానే సామాజిక ఎన్టీఆర్ భరోసా పించన్లను పంపిణీ చేయడం గర్వకారణం అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత



ప్రభుత్వంలో ఉన్న పెన్షన్ డబ్బులను, ఈ ప్రభుత్వంలో పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని కారణంగా పెంచిన పెన్షన్ వలన ఎంతోమంది వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు ప్రతి ఒక్కరి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్,బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్,బొమ్మ రాజేష్,వేమా రెడ్డి,రత్నాకర్, కిరణ్, ఎర్రసాని రాము,సుబ్బారావు, జీవన్న, సుధాకర్, రామచంద్రుడు, రాముడు, స్వాములు, వెంకటరమణ, స్వచ్ఛభారత్ ఎంసిఓ- కె.చెంచయ్య, పంచాయతి కార్యదర్శి పుల్లయ్య, గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ- సైకిల్ లను సద్వినియోగం చేసుకోండి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్**

కాలుష్య రహితం కోసం ప్రభుత్వం వినూత్న రీతిలో చేపట్టిన ఈ- సైకిల్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో లీలా మాధవి అధ్యక్షతన ఈ సైకిల్ లో పంపిణీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం వినూత్న రీతిలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి గల వ్యక్తి అని రాబోయే కాలం కాలుష్య రహితంగా ఉండాలని ఈ సైకిల్ లను పంపిణీ చేయడం జరిగింది. అన్నారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని 43 మందికి ప్రభుత్వ సబ్సిడీ పోను రూ.24 వేలతో సైకిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, పవన్ కుమార్, అర్జున్ రాయల్, పంజాని పల్లి బాబు నాయుడు, విజయభాస్కర్ రెడ్డి, నాగరాజు రెడ్డి ,ముని, కళ్యాణ్ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆటో బోల్తా ఆరుగురికి గాయాలు

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్**

ఆటో బోల్తా పడి ఆరుగురు గాయాల పాలైన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. చౌడేపల్లి పరికిదొన ప్రధాన రహదారిలో దొడ్డి గాని దేవాలయం సమీపంలోని కోళ్ల ఫారం వద్ద పరికిదొన వైపు వెళుతున్న ప్రయాణికులను తరలించే ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలు అయ్యాయి. స్థానికులు పొట్టగాతులను 108 సేవల ద్వారా చౌడేపల్లి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ గాయపడ్డ వారిలో చౌడగానిపల్లి, పరికిదొన లకు చెందిన లక్ష్మమ్మ (65)రెడ్డప్ప (70) ల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వారిద్దరిని 108 సేవలు ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.5 కోట్లతో నూతన బస్టాండ్ భూమి పూజ

**ముఖ్య అతిథులు పరిశ్రమ వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్**

**రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్**

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్ జనసేన ఇన్చార్జ్ వాసగిరి మణికంఠ**



**గుత్తి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 కోట్ల నిధులతో నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో పరిశ్రమలు వాణిజ్య శాఖ జిల్లా ఇంచార్జ్, మంత్రి టీజీ భరత్ మరియు గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాష్ట్ర కార్మిక సంక్షేమం బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వాసగిరి మణికంఠ,ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, అలాగే గుత్తి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూనూతన బస్టాండ్ నిర్మాణంతో గుత్తి పట్టణానికి మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రయాణికులకు ఆధునిక వసతులు అందుబాటులోకి వస్తాయని,కూటమి ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తోందని తెలిపారు.

నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తయితే గుత్తి పట్టణం మరింత శోభాయమానంగా మారి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందనున్నాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బద్రి వలి, గుత్తి పట్టణ కన్వీనర్ ఎంకే చౌదరి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, గుత్తి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా, రమేష్ రాజా పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి సాంబశివయ సర్పంచ్ భరత్ శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి మాజీ సర్పంచ్ వెంకట రాముడు మాజీ సర్పంచ్ నరసింహులు డీలర్ రంగస్వామి మాజీ కౌన్సిలర్ సుంకన్న సరోజమ్మ సర్పంచ్ చిదంబర్ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పాటిల్ సురేష్, మండల అధ్యక్షుడు చిన్న వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బోయ గడ్డ బ్రహ్మయ్య,



కార్యదర్శి మిద్దె ఓబులేసు, బిజెపి పట్టణ అధ్యక్షులు వెంకప్ప, గుత్తి పట్టణ మోర్చా మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత, గుత్తి పట్టణ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గుండె సంబంధిత ఇంజక్షన్లపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**గుత్తి జనవరి 31 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి గుండెకు సంబంధించిన ఇంజక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప డాక్టర్ రోహిణాత్ గుత్తి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే కీలకమైన ఇంజెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్లప్ప మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ రోహిణాత్ ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో సరైన ఇంజెక్షన్ ఇవ్వడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. గుండె నొప్పి, ఛాతిలో మంట, ఊపిరి ఆడకపోవడం, ఎడమ చేతికి నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అపోహలు నమ్మకుండా ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె సంబంధిత అత్యవసర చికిత్సలకు అవసరమైన ఇంజెక్షన్లు, మందులు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టంగా తెలిపారు. గ్రామ స్థాయి మండల స్థాయిలో అవగాహన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గుత్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు గుండె ఆరోగ్యంపై స్పష్టమైన సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజల్లో గుండె వ్యాధులపై అవగాహన పెరిగి, సమయానికి చికిత్స పొందే అవకాశం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పుదిపట్లలో పశుదానా పంపిణీ



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల పశువైద్యశాలలో శనివారం పశుదాన పంపిణీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో దానాలు రైతులకు అందించారు. పాడి పరిశ్రమను రైతులను ఆయన కోరారు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఇస్తున్న పశుదానా చాఫ్ కట్టర్లను రైతులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ పంజానిపల్లి బాబునాయుడు, అర్జున్ రాయల్, పవన్ కుమార్ ,పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూటర్ ఢీకొని బాలికకు గాయాలు

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్**



స్కూటర్ ఢీకొని బాలిక కు గాయాలైన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ, గాండ్లపల్లికి చెందిన శ్రావ్య పలమనేరు మార్గంలో చారాల నందు బస్సులోంచి దిగి రోడ్డు దాటుతుండగా అటుగా వెళుతున్న స్కూటర్ బాలికను ఢీకొన్నది ఈ ప్రమాదంలో బాలిక కాలికి బలమైన గాయమైంది. గాయపడ్డ బాలికను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ఆరోగ్య పరిస్థితి విషమంచడంతో 108 సేవల ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి

# రథోత్సవము కు అన్ని ఏర్పాట్లు పూర్తి.

## నేడు కళ్యాణోత్సవం,రథోత్సవం

**గుత్తి జనవరి 31( రిపబ్లిక్ న్యూస్)**
భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న బోలికొండ రంగనాథ స్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి.. అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో వెలిసిన బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఏటా మాఘ శుద్ధ సప్తమి నుంచి పౌర్ణమి వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఫిబ్రవరి 01 వ తేదీ తెల్లవారుజామున కళ్యాణోత్సవం ఉంటుందని, అదే రోజు సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు స్వామివారి బ్రహ్మ రథోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో శోభ రాణి తెలిపారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించి ఎందుకు రాయలసీమ జిల్లాల నుంచి నే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారన్నారు. ఉత్సవ విగ్రహాలను వ్రతంపై ఉంచి జమ్మిచెట్టు వరకు ఊరేగిస్తారు రతాన్ని లాగితే పాపం మూర్తి కలుగుతుందని కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం ఈ ఉత్సవాలకు లక్షకు పైగా భక్తులు హాజరవుతారన్నారు.

**శతాబ్దాల చరిత్ర**

గుత్తి మండలంలోని తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. రాయల కాలంలో ఆలయాన్ని నిర్మించారు. ఆనాటి కట్టడం నేటికి చెక్కుచెదరలేదు. 300 అడుగుల ఎత్తులోని కొండ అగ్రభాగాన గుహలో స్వామివారు స్వయం ఉద్భవ శిలగా



అవతరించారు . గ్రామంలో 63వ జాతీయ రహదారి పక్కన కొండా ఎదురుగా స్వామివారి మూలవిరాటును కొలువు తీర్చడంతో ఈ కొండ ను బొలికొండగా పిలుస్తారు. అందుకే బొలికొండ రంగనాథ స్వామిగా ప్రసిద్ధికెక్కారు. కొండపైకి భక్తులు వెళ్ళిందుకు ఇబ్బందులు పడుతుండడంతో మూలవిరాట్ కు ప్రతిరూపంగా స్వామివారి విగ్రహాన్ని కొండ దిగువన ఆలయంలో ప్రతిష్ఠించారు. 1969 నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ కొండపైన ఉన్న స్వయంభు శిలకు ప్రతి శనివారం పూజలు చేస్తారు. ఆకాశదీపం వెలిగిస్తారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా పౌర్ణమి రోజున ఉదయం నుంచి భక్తులు ఎద్దుల బండ్లు,ట్రాక్టర్లు, ఆటోలను గుడి చుట్టూ తిప్పుతుంటారు.

**వారం రోజులపాటు ఉత్సవాలు.**

బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు నిర్వహించనున్నారు. ఇందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శోభరాణి తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని





సీఐ రామారావు ఎస్సై సురేష్, అమీర్ ఖాన్ మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి మీడియా సమావేశంలో తెలిపారు. అలాగే రథోత్సవానికి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, భక్తులకు ఎక్కడ ఇబ్బందులుకి తావు లేకుండా నీటి వసతి పలు ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులు ఈ కార్యక్రమానికి భక్తులు తరలి వచ్చి స్వామివారి పాత్రకి కృపులు కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య,టీడీపీ నాయకులు మద్దిలేటి తెలిపారు.

# సీఎం చంద్రబాబు నాయుడు ను విమర్శించడం తగదు.

## -కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి.

**ఓబులవారిపల్లి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్.**



వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆంబోతుల ప్రవర్తిస్తూ, మతిస్థిమితం లేని మూర్ఖుడిలా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ని విమర్శించడం తగదని, నీ స్థాయిని తెలుసుకుని మాట్లాడాలని కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు, ఆదర్శ ముఖ్యమంత్రిగా ఉన్న మచ్చలేని మహానుభావుడు మా ముఖ్యమంత్రి అని, అలాంటి వ్యక్తిని,అంబటి రాంబాబు తనస్థాయిని మరిచి దుర్భాషలాడడం తగదని. రూపానంద రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దఫాలుగా సీఎంగా పరిపాలన సాగించి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సీనియర్ రాజకీయ చాణుక్యులుగా మచ్చలేని మహారాజు చంద్రబాబు నాయుడుని నోటితో చెప్పలేని పదజాలాలతో దుర్భాషలాడి . మతిస్థిమితం లేని పిచ్చివాడిలా ప్రవర్తిస్తూ,పెద్ద మనిషి గౌరవ వృత్తిలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు ని దుర్భాషలాడుతు శునకానందం పొందడం అంబటి రాంబాబుకు చాలా మామూలేనని స్థాయిని మరిచి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని అన్నారు ప్రజలే అంబటి రాంబాబుకు గుణపాఠం చెబుతారని ఆయన విమర్శించారు మా నాయకుడిని దుర్భాషలాడితే సహించేది లేదని ఎంతటి వారికైనా ప్రజా క్షేత్రంలో చట్టబద్ధంగా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు ఇలాంటి చౌకబారు మాటలు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన కొందరి వైసిపి నాయకుల పై మండిపడ్డారు అంతేకాకుండా మతి భ్రమించినట్లు మాట్లాడటం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఓర్వలేకనే ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు

# అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## -రాజుగుంట నరసింహ.

**ఓబులవారిపల్లి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్.**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని చిట్వేల మండలం టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహ శనివారం డిమాండ్ చేశారు. రాజు కుంట నరసింహ మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి గుర్తింపు తీసుకు వచ్చిన వ్యక్తి దేశ రాజకీయాలను శాసించగల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని వైసీపీ నేత అంబటి రాంబాబు దూషించడం,అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని రాజుకుంట నరసింహ డిమాండ్ చేశారు

# పౌర హక్కులు అందరికీ సమానం

## తాసిల్దార్ యామిని రెడ్డి.



**ఓబులవారిపల్లి జనవరి 31 రిపబ్లిక్ న్యూస్.** భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు అందరికీ సమానమని తాసిల్దార్ యామిని రెడ్డి అన్నారు, ఓబులవారిపల్లె మండలం నూకనపల్లి పంచాయతీ ఎస్టీ కాలనీలో శనివారం జరిగిన పౌర హక్కుల అవగాహన సదస్సులో ఆమె అన్నారు, సమాజంలో అందరూ హక్కులతో పాటు బాధ్యతలు కూడా సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె వారికి పిలుపునిచ్చారు రాజ్యాంగము అందరికీ హక్కులు కల్పించినదని వాటికి లోబడి అందరూ నడుచుకోవాలన్నారు, ఈ సందర్భంగా ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, చట్టం గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టము పరిరక్షణ గురించి సమావేశంలో అందరికీ తెలియజేశారు, పౌరుల హక్కుల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటుందని ప్రజా శ్రేయస్సు పరమావధిగా న్యాయబద్ధంగా పనిచేస్తామని ప్రజలు హక్కులను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు, అనంతరం మండల రెవెన్యూ అధికారి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులు తెలుసుకొని, విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే అఘాయిత్యాల నివారణకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తోందని తెలిపారు. అన్యాయం జరిగితే వెంటనే పోలీసులను లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి, మరియు వీఆర్వో శంకరయ్య, స్థానిక గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# సేవ గుణమే తన లక్ష్యంగా

**ఆందోల్ జోగిపేట మున్సిపల్ 20వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి**

**బి నాగభూషణం గడపగడపకు ఎన్నికల ప్రచారం**



**ఆందోల్ ప్రతినిధి జనవరి 31( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోగల 20వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న డి బి నాగభూషణం నామినేషన్లు అయిపోయిన తదనంతరం ప్రజాసేవ లక్ష్యంగా ఈరోజు ఉదయం నుంచి ఆయన ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టడం జరిగింది ఓటర్ మహాశయులకు ఎన్నికల టైం లో వచ్చే వారు వేరు ప్రజా సేవ చేసే గుణం ఉన్న వ్యక్తిని ఎన్నుకోవాలి అది ప్రతి ఒక్కరూ మనసులో పెట్టుకొని ఆలోచించి మీ మధ్యలో ఉండే నాయకుడిగా మీ ముందుకు వచ్చాను ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డును అభివృద్ధి పరచడమే తన లక్ష్యంగా పనిచేస్తానని ఓటర్ మహాశయులతో తెలియపరచుకుంటూ గత బిఆర్ఎస్ పార్టీ ఆయంలో అనేక సంక్షేమ ఫలాలు పథకాలు ఎలాంటి పైరవీలు లేకుండా మన ఇళ్లకే వచ్చాయి పెట్టుబడి సాయం కింద రైతుబంధు ఆడపిల్లకు పెళ్లి చేస్తే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతులకు సకాలంలో రైతుబంధు ఎవరైనా రైతు చనిపోతే ఐదు లక్షల బీమా ఆడబిడ్డ కానుకైతే కెసిఆర్ కిట్టు ప్రైవేటు దావకానాలకు దీటుగా ప్రభుత్వ దావకాలను నడిపించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం దొంగ మాయ మాటలు చెప్పి ఆరు గ్యారెంటీలని మోసం చేసి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉన్నది కాబట్టి మీరే ఒకసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను ఇట్లు మీ డిబి నాగభూషణం

# రెండోవాడు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న జిన్నా విజయ్ కుమార్

**ఆశీర్వదించండి ఆదరించండి**

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జనవరి 30) రిపబ్లిక్ న్యూస్**



ఆందోల్ జోగిపేట ప్రాంతంలో పార్టీనిక్రమశిక్షణ కార్యకర్తల మధ్యల విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తి జిన్నా విజయ్ కుమార్ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మొదలుపెడితే డ్రైనేజీ మంచినీటి సమస్య అన్ని తీర్చడంలో ముందుగా నిలబడ్డాతాను కానీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డులో పోటీ చేస్తున్నానుఈరోజు 2వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఈ వార్డులో సత్సంబంధాలు పనిచేసిన గుణం ఎంతగానో ఉన్నది వార్డునుఅభివృద్ధి పరచడం కోసం పని చేసి చూపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడు ఆపద వచ్చినా నేను మీ ముందుండి సాయం చేయడానికి ఉంటారనిఏ కష్టం వచ్చినా లీడర్ అవసరం లేదు నాకు చెప్తే చాలు మీ ముందుండి సమస్యను పరిష్కరిస్తానని జిన్నా విజయకుమార్ అన్నారు ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్లు వచ్చినంత మాత్రాన ఓటర్ మహాశయులు మనిషి ఎవరు ఏం చేస్తారని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని నాపై దయవుంచి నన్ను గెలిపించాలని మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్న కుర బోయిన సరస్వతి అన్నారు

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

**ప్రజల సమస్యలపై స్పందించే నాయకుడు పట్లూరి శివ శేఖర్ 13వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి**



**అందోల్ ప్రతినిధి జనవరి 31( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా ఉండి తనదైన శైలిలో పార్టీని నడిపించడంలో కీలక పాత్ర పోషించిన పట్లూరి శివ శేఖర్ ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలో 13వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి బరిలో ఉంటూ ఇప్పటికే ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడిగా పట్టణంలో మంచి పేరు ఉన్న వ్యక్తిగా ముదిరాజు సంఘం అధ్యక్షుడిగా ఉంటూ 13 వార్డ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఒక సంకల్పంతో మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నా ఈ సందర్భంగా పట్లూరి శివశేఖర్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఆరు గ్యారెంటీలు అని చెప్తూ అడ్డగోలు మేనిఫెస్టోను పెట్టి వృద్ధులకు 2000 పెన్షన్4000 చేస్తామని ఇదివరకు ఉన్నటువంటి కళ్యాణ లక్ష్మిని తులం బంగారం ఇస్తానని మాట ఇచ్చి తప్పించుకొని రైతన్నలకు ఆసరాగా కేసీఆర్ ఇచ్చినటువంటి రైతుబంధును మేము పెంచి అధికంగా ఇస్తామని రైతుబంధును ఎగ్గొట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అలా చెప్పుకుంటా పోతే కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ దావకానలు ప్రైవేట్ దావకానల కంటే రెట్టింపుగా పనిచేశాయి రైతు చనిపోతే నేరుగా రైతు ఇంటికి ఐదు లక్షల బీమా వచ్చేది ప్రతి పండగకు కుల మతాలకతీతంగా బతుకమ్మ పండక్కు బతుకమ్మ చీరలు రంజాన్ కు ముస్లింలకు క్రిస్మస్ కు క్రిస్టియన్లకు ఇప్పుడు వీళ్లు ఒక డ్వాక్రా గ్రూపులో ఉన్న సభ్యులకు మాత్రమే ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరిగింది అంటే డాక్రా గ్రూపులో ఉన్న మహిళలు మాత్రమే ఓట్లు వేస్తారా అని ఆయన ప్రశ్నించాడు కాబట్టి తల్లులు అక్కలు చెల్లెళ్లు అన్నలు తమ్ముళ్లు పెద్దలు ఒకసారి ఆలోచన చేయండి కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు సస్యశ్యామలంగా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిభారత దేశం లో నెంబర్ వన్ రాష్ట్రంగా ఎన్నో అవార్డు లు తెచ్చిన ఘనత కేసిఆర్ కు దక్కింది కాబట్టి మనం ఈ యొక్క వార్డును బి ఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడ్డ నన్ను గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా పంపియాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు

**హత్నూర ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి గ్రామ,సర్పంచ్,నల్లోల్లా,ఎల్లయ్య గార్ల,ఆధ్వర్యంలో**

# కెవి,పి,ఎస్ నూతన,సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీధర్ రెడ్డి. ఆధ్వర్యంలో కేవీపీఎస్. నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం హత్నూర గ్రామపంచాయతీ నూతన సర్పంచ్. నల్లోల్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కెవిపియస్ హత్నూర మండల నాయకులు. కే శేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం అంటే క్యాలెండర్ మార్పు మాత్రమే కాదు ఆలోచనల పరిణామంలో కూడా మార్పు రావాలి ప్రతి ఒక్కరు మహనీయుల బాటలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుకుంటూనాన్ను. అని అన్నారు ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కే.నాగేష్. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పొట్లగళ్ల ప్రవీణ్. తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ అధ్యక్షులు. మీనంపల్లి శ్రీశైలం. నాయకులు కే వంశీ. రాజు. సురేష్. తదితరులు పాల్గొన్నారు

# నవోదయం 2.0తో నాటుసారా రహిత జిల్లాగా కర్నూలు

**నాటుసారా మానేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 31)**
నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా కర్నూలు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో, నవోదయం 2.0 రెండవ విడతలో భాగంగా కర్నూలు నగరం బంగారుపేటకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ఇండియన్ బ్యాంకు ద్వారా మంజూరైన ఆటోలు, తోపుడు బండ్లు, కంకర మిల్లర్లను కలెక్టర్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాలని సూచించారు. నాటుసారా తయారీని మానేసి ముందుకు వచ్చిన వారిని అభినందిస్తూ, జీవనోపాధి ఎంతో అవసరమని, ప్రభుత్వం అందించిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని లబ్ధిదారులను కోరారు.అలాగే ఆటోలను నిర్ణీత వేగంతో, భద్రతా నియమాలు పాటిస్తూ నడపాలని, ఆటోలో అధిక సంఖ్యలో ప్రయాణికులను తీసుకువెళ్లరాదని, అదనపు



పైకం వసూలు చేయరాదని సూచించారు. ఈ సందర్భంగా బంగారుపేట వాసులకు మొత్తం రూ.20 లక్షల రుణాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ అందజేశారు.ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి మాట్లాడుతూ, బంగారుపేటలో ఇంకా నాటుసారా తయారీలో ఉన్న వారు ఆ కార్యకలాపాలను పూర్తిగా మానేసి గౌరవప్రదమైన జీవనోపాధి కోసం ముందుకు రావాలని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు మాట్లాడుతూ, మెప్మా సహకారంతో ఇండియన్ బ్యాంకు ద్వారా అందించిన రుణాలను క్రమం తప్పకుండా కంతులు చెల్లించి, పిల్లలకు



మంచి భవిష్యత్తు అందించాలని లబ్ధిదారులను కోరారు.
మెప్మా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ, పట్టణ పేదలకు ఉపాధి కల్పన కోసం మెప్మా అన్ని రకాల రుణాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని, బంగారుపేట వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, మెప్మా అధికారులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొ

# మలబార్ బంగారు వజ్రాల ఆభరణాల షోర్ రూముల విస్తరణ

**వ్యాపార రంగానికి అనంతపురం కేరాఫ్ గా మారింది**

**మలబార్ జువెలర్స్ దుకాణం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**గత 18నెలల్లో అనేక సంస్థలు అనంతపురంకి వచ్చాయి**

**ఇక్కడ వ్యాపారాలు చేసే వారికి తమ సహకారం ఉంటుందన్న ఎమ్మెల్యే**

**అనంతపురం ప్రతినిధి,**
**జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**



అనంతపురం నగరం వ్యాపార రంగానికి అత్యంత అనుకూలమైన ప్రాంతమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని మలబార్ బంగారు మరియు వజ్రాల నగల దుకాణాన్ని సప్తగిరి సర్కిల్ వద్దకు మార్చగా.. ఆ దుకాణాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. దుకాణ నిర్వాహకులతో కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మలబార్ జువెలర్స్ వారికి రెండు రాష్ట్రాల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన, అందరికంటే తక్కువ ధరలతో నగలు అందిస్తున్న వారుగా పేరుందన్నారు. వారు రాష్ట్రంలో మరిన్ని దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత 18నెలల కాలంలో నగరానికి అనేక వ్యాపార సంస్థలు వచ్చాయన్నారు. ఇక్కడ ఉపాధి కల్పిస్తూ.. వ్యాపారాలు చేసుకునే వారికి తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. అయితే ఏ సంస్థ వచ్చినా అందులో స్థానికులకు ఎక్కువగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కృషి

**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం -జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ హెచ్చరిక**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 31)**
జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి పి. విజయ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “బాల్య వివాహ ముక్త భారత్” కార్యక్రమంలో భాగంగా నవంబర్ 27 నుంచి మార్చి 8 వరకు నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం కర్నూలు వన్‌టౌన్ ప్రాంతంలోని మస్జీద్‌లో ఖాజీలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పి. విజయ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహం జరిగితే ఆ బాలికను బాల సదనంలో ఉంచి, 18 సంవత్సరాలు నిండిన తరువాతనే తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు.బాల్య వివాహాలు జరిపిన సందర్భంలో



కేవలం తల్లిదండ్రులే కాకుండా,పెళ్లి సంబంధం కుదిర్చిన మధ్యవర్తులు,వివాహం జరిపిన ఖాజీలు,ఫంక్షన్ హాల్ యజమానులు,పెళ్లి కార్డులు ముద్రించిన ప్రచురణకర్తలు,
పెళ్లికి హాజరైన అతిథులు కూడా
చట్టప్రకారం శిక్షకు అర్హులేనని హెచ్చరించారు.
చిన్న వయసులో బాల్య వివాహాలు చేస్తే లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండు సంవత్సరాల



జైలు శిక్ష విధించబడుతుందని పేర్కొన్నారు. కావున అమ్మాయికి తప్పనిసరిగా 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కావాల్సిందేనని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐ. విజయకుమారి, వి. జ్యోత్స్న ప్రియాంక (కేస్ వర్కర్స్), వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, జి. శ్రీనివాసులు, అలాగే హాఫిజ్ సయ్యద్ సలీం గౌస్ (ఆల్ ఇండియా ఖాజీస్ అధ్యక్షుడు) పాల్గొన్నారు.

## వైసీపీ నేతల సంస్కారానికి అంబటి రాంబాబు వ్యాఖ్యలే నిదర్శనం

**అంబటి దూషణలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం**

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్**



**అనంతపురం రాంనగర్, జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
వైసీపీ నేతల సంస్కారానికి ఆపార్టీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని తీవ్రంగా దూషించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు కాస్తయినా సభ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన గతంలో కూడా అనేక వివాదస్పద వ్యాఖ్యలు చేశారని.. ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఇంకా మారలేదన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి, వయసులో అంత పెద్ద వ్యక్తి గురించి ఎలా మాట్లాడుతారని నిలదీశారు. ఇప్పటికైనా ఆయన సీఎం చంద్రబాబు గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే టీడీపీ శ్రేణులుగా తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పోలీసులు కూడా ఆయన చేసిన వ్యాఖ్యల మీద సుమోటాగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# భక్తుల సహాయార్ధం,కొత్తూరు సుబ్బరాయునిలో వసతి గృహ నిర్మాణమునకు 6 లక్షలు విరాళం.



**పాణ్యం, ప్రతినిధి, జనవరి,31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ).**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్ధం నిర్మించు చున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు భక్తులు శనివారం రూ, 6 లక్షలు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. స్థానిక కొత్తూరు గ్రామానికి చెందిన కీ“శే“ శిరసాని వెంకట్రామిరెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని శిరసాని మల్లేశ్వరమ్మ కుమారుడు శిరసాని సుబ్బారెడ్డి ఒక లక్ష రూపాయలు, నంద్యాల మండలం ఊడుమలుపూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లెల శివారెడ్డి ధర్మపత్ని మల్లెల కళావతమ్మ కుటుంబ సభ్యులు 5 లక్షల రూపాయలు విరాళంగా సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వీరయ్య స్వామి, నారాయణ స్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడ్డ గంజాయి పదార్థాలను ధ్వంసం చేసిన పోలీసులు,

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి.**



**గడివేముల ప్రతినిధి,జనవరి,31,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరణ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు స్టేషన్ లలో,సీజ్ చేయబడ్డ గంజాయి (122.574)కేజీ ల నిషేధిత పదార్థాలను ధ్వంసం చేయటం జరిగింది.స్థానిక గడివేముల మండలంలోని జె యస్ డబ్ల్యు, సిమెంట్ కర్మాగారం నందు గల బర్నింగ్ మిషన్ లో వేసి కాల్చి వేయటం జరిగింది.ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్,ఏ ఎస్పీ.యుగంధర్ బాబు,పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ, గడివేముల తహసీల్దార్ ,జె యస్ డబ్ల్యు, సిబ్బంది పాల్గొన్నారు.యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పాణ్యం సీఐ హెచ్చరించారు.యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు వ్యసనాలకు బానిసలు కారాదని అన్నారు. మాదక ద్రవ్యాలు సెవించే వారికి ప్రభుత్వం కఠినమైన శిక్షలు విధిస్తారని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.

**37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**



**నంద్యాల జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. వాహనాలలో అధిక లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, దీనిపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ శివారెడ్డి, ఆర్ & బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్, చాపిరేవుల టోల్ ప్లాజా అధికారులు, లారీ మరియు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాహనాల సంఖ్య పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఫోన్ కాల్ వచ్చినప్పుడు వాహనాన్ని పక్కకు నిలిపి మాట్లాడాలని, డ్రైవింగ్ చేస్తూనే ఫోన్ మాట్లాడడం పెద్ద తప్పిదమని హెచ్చరించారు. ఒక ప్రమాదాన్ని నివారిస్తే ఒక తరాన్ని కాపాడినట్లేనని, డ్రైవర్లు అత్యంత అప్రమత్తతతో వాహనాలు నడపాలని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవ్వరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా రవాణా శాఖ అధికారులు జిల్లాలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ గుర్తించి, మన ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్పష్టం చేశారు. నూనెపల్లె బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటున్నందున అక్కడ బస్సుల నిలుపుదల కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటంకన్నా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

# ఓర్వకల్లు మండలంలో మొక్కజొన్న రైతులపై భారీ మోసం

**రూ.2 కోట్లకు పైగా నష్టపోయిన 100 మంది రైతులు కమిషన్ ఏజెంట్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 31)**
కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలంలో మొక్కజొన్న రైతులు భారీ మోసానికి గురైన ఘటన కలకలం రేపుతోంది. బ్రాహ్మణపల్లి, కాల్వ, హుసేనాపురం, పిన్నాపురం గ్రామాలకు చెందిన సుమారు 100 మంది రైతులు తమ మొక్కజొన్న పంటను బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కమిషన్ ఏజెంట్ ఎరుకలి నాగేశ్వరరావుతో ధర నిర్ణయించుకొని విక్రయించారు.పంటను పూర్తిగా తీసుకున్నప్పటికీ, రైతులకు రావాల్సిన సరుకు విలువకు సంబంధించిన డబ్బులను ఇప్పటివరకు చెల్లించకపోవడం గమనార్హం. “ఈరోజు రేపు” అంటూ డబ్బుల చెల్లింపును వాయిదా వేస్తూ వస్తుండగా, గట్టిగా అడిగినప్పుడు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విధంగా రైతులు మొత్తం సుమారు రూ.2 కోట్ల వరకు ఆర్థికంగా నష్టపోయిన పరిస్థితి నెలకొంది.ఈ ఘటనపై రైతులు ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అక్కడి ఎస్‌ఐ పంట కొనుగోలు చేసిన వ్యక్తులను మరియు కమిషన్ ఏజెంట్‌ను మూడుసార్లు పిలిపించి మందలించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు చెల్లించలేదని బాధితులు తెలిపారు.దీంతో రైతులు తమ వ్యవసాయ పనులను, దైనందిన ఉపాధిని వదిలి పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు ఈ మోసం వల్ల పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో మోసానికి పాల్పడిన వారి బ్యాంకు ఖాతాలను తక్షణమే ఫ్రీజ్ చేసి, వారి చరాస్తులు మరియు స్థిరాస్తులను జప్తు చేసి, రైతులకు రావాల్సిన మొత్తాన్ని త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను బాధిత రైతులు వినతిపత్రం ద్వారా కోరారు. రైతుల జీవనాధారమైన వ్యవసాయంపై ఇలాంటి మోసాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# డోన్ పట్టణ సి.ఐ ఇంతియాజ్ భాష ను సస్పెండ్ చేయాలి

**ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు డిమాండ్**




**కర్నూల్ ప్రతినిధి, జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్)**
అవినీతిని వెలికి తీసిన సిపిఐ నాయకులపై దాడి చేసి గాయపరచడం చాలా బాధాకరమని .
సిపిఐ డోన మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి నారాయణ పై దాడి అమానుషం!అని ప్రశ్నించే వారిపై దాడి చేసిన డోన్ సి ఐ ఇంతియాజ్ ను సస్పెండ్ చేయాలి అలాగే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి అని శనివారం రోజుడిమాండ్ చేశారు, 2005ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, వి బి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ గ్రామ, గ్రామాన ప్రచారం లో భాగంగా డోన్ మండలం తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి అక్కడ జరుగుతున్న అవినీతిని ప్రశ్నించి అధికారులకు ఫిర్యాదు చేసినందుకు,ఈ సమస్యకు ఏమాత్రం సంబంధంలేని డోన్ పట్టణ సీ.ఐ.ఇంతియాజ్ భాష అత్యుత్సాహంతో ఎమ్మెల్యేకు పాలేరుగా మారి వారి మెప్పుకోసం డోన్ సిపిఐ కార్యదర్శి నారాయణను కాళ్లు చేతులు కట్టేసి ఇష్టానుసారం దాడి చేసి గాయపరచడం దుర్మార్గమని, అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, అవినీతిని వెలికి తీసిన సిపిఐ నాయకుల పై దాడి చేయడం హేయమైన చర్యని, పేదల సమస్యలపై పోరాటాలు చేస్తున్న నాయకులపై దాడులు సరికాదని, ప్రజాస్వామ్యం లో ఉన్నామని గుర్తుంచుకోవాలని అధికారంలో వున్నాము కదా అని విర్రవీగవద్దని, అధికారం శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు.
సి ఐ ఇంతియాజ్ ను సస్పెండ్ చేయాలి,చట్టాన్ని కాపాడవలసిన సి ఐ ఇంతియాజ్ బాధ్యత లేకుండా నాయకులకు వత్తాసు పలికే విధంగా ప్రవర్తించడం ఏమిటని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకొల్సిందిపోయి, బాధితులను స్టేషన్ కి తీసుకెళ్లి చితక బాదడమే కాకుండా, అటవికంగా ప్రవర్తించడం సరికాదన్నారు.టౌన్ పరిధి కాకున్నా, దాడి చేయడం దుర్మార్గమన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే డోన్ లో చట్టం రివర్స్ లో నడుస్తున్నట్లు స్పష్టంగా కనపడుతుందని ఇలాంటి పోలీస్ అధికారుల కారణంగా పోలీస్ వ్యవస్థకు సమాజంలో చెడ్డపేరు వస్తున్నదని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి డోను పట్టణ సీ.ఐ.ఇంతియాజ్ భాషా తక్షణమే సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రస్థాయి పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# ఆంబోతు లాగా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు.

**అంబటి వ్యాఖ్యలు క్షమించరానివి.**
**సంఘవిద్రోహ శక్తిగా రాంబాబు వ్యవహరిస్తున్నాడు.**
**అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ సీరియస్ గా వ్యవహరించాలి.**
**నిప్పులు చెరిగిన రాష్ట్ర న్యాయ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**నంద్యాల జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై దుర్మార్గపు, అసభ్య పదజాలంతో బహిరంగంగా మాట్లాడిన అంబటి రాంబాబు ఆంబోతు లాగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు క్షమించరానివని మంత్రి ఫరూక్ నిప్పులు చెరిగారు. శనివారం నంద్యాలలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమేనంటూ సిట్ నివేదిక స్పష్టం చేయడంతో వైసిపి నాయకుల్లో వణుకు ప్రారంభమైందని ధ్వజమెత్తారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే దౌర్జన్యంగా వాటిని తీసి వేయడానికి వచ్చిన రాంబాబు , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలపై బూతులతో మాట్లాడడం దారుణమని అన్నారు. చంద్రబాబు కుటుంబంపై అసభ్య పదజాలం, దుర్మార్గపు మాటలతో అంబటి రాంబాబు మాట్లాడి సంఘవిద్రోహ శక్తిగా తయారయ్యాడని మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మంత్రిగా పని చేసిన వ్యక్తి బహిరంగంగా ఎలా మాట్లాడాలి అన్న విషయాన్ని పక్కన పెట్టి చంద్రబాబు కుటుంబం గురించి దారుణంగా మాట్లాడడం నీచాతి నీచమని మంత్రి అన్నారు. వైసీపీ నాయకులకు చట్టసభల్లో కూడా ఇలాగే బూతులతో మాట్లాడటం వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. మంత్రిగా, శాసనమండలి చైర్మన్ గా, ఎంతో సీనియర్ గా ఉన్న తనపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో జోగి రమేష్ ఇదేవిధంగా మాట్లాడిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. జోగి రమేష్ మాట్లాడిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలను తీసివేయాలని అప్పట్లోనే శాసనమండలి ప్రివిలైజ్ కమిటీని తాను కోరినప్పటికీ రికార్డుల నుంచి తీసివేయలేదని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికి కూడా అప్పట్లో తనపై జోగి రమేష్ చేసిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలు శాసనమండలి రికార్డుల్లో ఉన్నాయని మంత్రి ఫరూక్ అన్నారు.రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబు గురించి అంబటి రాంబాబు ఆంబోతు లాగా మాట్లాడడంపై రాష్ట్ర ప్రజలందరూ వైసిపి తోపాటు, ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును చూసి అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు పై తక్షణమే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు, జైలుకు పంపాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యల వ్యవహారాన్ని తెలుగుదేశం పార్టీ సీరియస్ గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబును వదిలేస్తే ఆ పార్టీ నాయకులు మరింత రెచ్చిపోతారని అన్నారు.వైసిపి నాయకులు దుర్మార్గంగా అసభ్యంగా, మాట్లాడుతుంటే ఆ పార్టీ నాయకుడు జగన్ నవ్వుతూ ఆనందపడుతుంటాడని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. తక్షణమే అంబటి రాంబాబును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు

## రాజకీయాలకు అతీతంగా అందరూ తరలిరావాలి

**విగ్రహావిష్కరణకు పిలుపునిచ్చిన జిల్లా మాల మహానాడు**
**రథసారధులు ఎం, ఎన్, మూర్తి, డా ;;గుమ్మగట్టు ఈశ్వరయ్య**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి,**
**జనవరి 31, (రిపబ్లిక్ న్యూస్):**
దళితులు ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలకు మొట్టమొదటి దళిత (మాల) ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య ఆద్యుడని పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా మడకశిరలో ఈనెల 14న సంజీవయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు పిలుపునిచ్చారు.

**ఆత్మీయ మాలలందరూ కలిసి రావాలి**

ఈ సందర్భంగా జిల్లా మాల మహానాడు రథసారధులు ఎం, ఎన్, మూర్తి, గుమ్మగట్టు ఈశ్వరయ్య లు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా స్వర్గీయ దామోదరం సంజీవయ్య విగ్రహ ఏర్పాటును జిల్లాలోని మడకశిరలో ప్రతిష్టించ నున్నట్లు తెలిపారు. మొట్టమొదటి దళిత (మాల) ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య భూ పంపిణీ, వయోవృద్ధులకు పెన్షన్లు,విద్యార్థులకు స్కాలర్షిప్ లు, పేదలకు ఇండ్లు వంటి వాటిని తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టి జాతీయస్థాయిలో నేటికీ గుర్తింపు పొందాయన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన వారి కాంస్య విగ్రహాన్ని ఈ నెల14 న వారి జయంతి సందర్భంగా ప్రతిష్ట గావిస్తున్నట్లు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి మంత్రులు, మాజీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు వివిధ హోదాల్లోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు,జాతీయ, రాష్ట్ర స్థాయి కుల సంఘ నాయకులు వస్తున్నారన్నారు. అంతేకాక జిల్లాలోని గ్రామ గ్రామము నుండి ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థిని, విద్యార్థులు రాజకీయాలకు అతీతంగా రాజకీయ నాయకులు, ఉరుములు ఇతర కళాకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి
కార్యక్రమాన్ని విజయవంతం చేసి మాలల ఐక్యతను చాటుకోవాలన్నారు. ఆత్మీయ మాలలు బంధువులందరూ
కలిసి రావాలని, హృదయపూర్వక ఆహ్వానాన్ని స్వీకరించి కుల బాంధవులందరూ కలిసికట్టుగా కార్యక్రమాన్ని విజయపంతాలో మారుమోగించాలని పి.ఎం. శంకర్,శోధనపల్లి రామాంజి నేయులు, ఆర్ఎంపీ డాక్టర్ గంగాధర్, విశ్రాంతి ఫారెస్ట్ ఆఫీసర్ ఆంజనేయులు, మనోహర్ తదితరులు కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com